# విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

## - ఇన్స్పైర్ అండ్ ఇగ్నేట్ డైరెక్టర్ డాక్టర్ రంజిత్



**నల్లగొండ, ఆగస్టు- 27 ( మనం న్యూస్) :** విద్యార్థులు చదువుతోపాటు అనిరంగంలో రాణించాలని, ఆట, మాట, పాట లతో చదవాలని ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ డైరెక్టర్ డాక్టర్ రంజిత్ అన్నారు. నల్గొండ పట్టణంలో ని చర్లపల్లి లూనీ ఎస్ ఆర్ జూనియర్ కాలేజి, ప్రైమ్ స్కూల్ ఆవరణలో ఆదివారం సాయంత్రం పిల్లల ను మానసికంగా డెర్యంగా ఉండడానికి, వారిలో పాజిటివ్ నేచర్ ని తీసుకరవడానికి తెలంగాణ రాష్ట్రం లో ఎంతో పేరు గాంచిన వ్యక్తిత్వ వికాస నిపుణులు రంజిత్, శ్రీరామ్, సుధాకర్ చేత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల ,మరియు పాఠశాల విద్యార్థులకు అద్భుతమైన మానసిక వికాసం, చదువులో ఎలా రాణించాలనీ, విజయం పొందాలంటే ఎలా పోసిటివ్ గా ఉండాలనే విషయాలను ను బోధించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల జోనల్ ఇంచార్జ్ దోనాల శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి, కమలాకర్, అరుణ్ కుమార్, ఏఓ సరిత రెడ్డి, ఉపాధ్యాయులు కిషోర్, వర్ధన్, నాగేశ్వరరావు, నాగబాబు, ప్రవీణ్




# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం | 27 | ఆగష్టు | 2023 | పేజీలు : 5


# పేట జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేశాంః మంత్రి

**సూర్యాపేట ఆగస్టు 27 మనం ప్రతినిధిః**
సూర్యపేట జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని, తన శ్వాస ఉన్నంతవరకు ప్రజా శ్రేయస్సు కోసం శ్రమిస్తునే ఉంటానని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం బానుపూరి టైలర్స్ అసోసియేషన్ సభ్యులకు జాకీ మిషన్స్‌ను స్థానిక ఇంటిగ్రే టేడ్ మార్కెట్‌లో పంపిణి చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ... పట్టణాన్ని ఇంకా రెండింతలు అభివృద్ధి చేస్తానని గతంలో శాంతి భద్రతలు ఎలా ఉండేవో ప్రజలకు తెలుసునని ఇప్పుడు ఎవరి పనులు వారే చేసుకుంటు సంతోషంగా జీవిస్తున్నారని గుర్తు చేశారు. ఓటు మన రాతను నిర్ణయిస్తుందని, ఇది ఎప్పటికి ప్రజలు గుర్తుపెట్టుకోవాలని పేర్కొన్నారు. నవయుగంలో కొత్త కొత్త డిజైన్లతో అందంగా అందరు కనిపిస్తున్నారంటే టైలర్ వృత్తి దారుల కృషి ఫలితమేనని జాకీ మీషన్‌ల వల్ల శారీరకంగా టైలర్లకు శ్రమ తగ్గుతుందని అందుకే వీటిని అందజేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలో 215 మందికి మిషన్‌లను అందజేశామని రూ. 47,70,850 లతో జాకీ కుట్టుమిషన్లను కొనుగోలు చేయడం జరిగిందని, గతంలో 135 మంది, ఇప్పుడు 215 మందితో కలిపి 350 మిషన్‌లను అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. మరికొంతమందికికూడా అందజేస్తామని సంఘ భవనం కొరకు స్థలాన్ని కేటాయించాలని అధ్యక్షుడు నగేష్ కోరారని త్వరలో స్థల పరిశీలన చేసి కేటాయిస్తానని హామి ఇచ్చారు. భారత దేశంలోనే ఎక్కడాలేని పథకాలు ఇక్కడ ఉన్నాయని, పట్టణంలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చి వ్యాపారాలు పెడుతున్నారని, గతంలో సికింద్రబాద్, హైదారాబాద్‌లలోనే షాపింగ్‌మాల్స్ ఉండేవని ఇప్పుడు జిల్లా కేంద్రంలో కూడా పోటీ పడి పెడుతున్నారని, దీనికి కారణం ప్రజలు ఆర్థికంగా బలపడి కొనుగోలు శక్తి పెరగడమే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఆర్‌డిఓ వీరబ్రహ్మాచారి, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బిసి సంక్షేమ అధికారిణి అనసూర్య, యూనియన్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

## – ఆర్డివో జగదీశ్వర్‌రెడ్డి



**హుజూర్‌నగర్,ఆగస్టు27,మనంన్యూస్ః**
18సంవత్సరాలు నిండిన యువతియువకులందరూ తప్పనిసరిగా ఓటుహక్కుకు నమోదు చేసుకోవాలని ఆర్డివో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పోలింగ్‌కేంద్రాలను ఆదివారం ఆయా మండలాల తహశీల్దార్లతో కలిసి తనిఖీ చేశారు. ఓటర్ల జాబితాలో మరణించిన వారిపేర్లను తొలిగించుట, కొత్త ఓటర్ల దరఖాస్తు స్వీకరణ, అడ్రస్ మారినవారి వివరాలు సేకరించి వారి పాత అడ్రస్‌లో ఓటు హక్కు తొలగించి ఉన్నచోటకు మార్చుట తదితర అంశాలపై బీఎల్‌వోలకు అవగాహణ కల్పించారు. సెప్టెంబర్ 2,3 తేదిలలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ జాబితాతో మార్పులుచేర్పుల పై ప్రజలకు అవగాహణ కల్పిస్తామని 19వరకు దరఖాస్తు స్వీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగార్జున్‌రెడ్డి, ఎలక్షన్ డిటి కమలాకర్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు

- బడుగుబలహీన వర్గాల అభివృద్ధి కోసం వట్టె పోరాడుతాడు
- పది సంవత్సరాలలో లేని అవినీతి ఆరోపణలు నేడు గుర్తోచ్చాయా
- మంత్రి గెలుపుకోసం ఆహర్నిశలు కృషి చేసిన వ్యక్తి జానయ్య
- జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మతో శవ యాత్రర్యాలీ, దగ్ధం
- ప్రజా క్షేత్రంలో తెల్చుకుంటామంటున్న..... డిసిఎంఎస్ చైర్మన్ సతిమణి రేణుక



**సూర్యాపేట ఆగస్టు 27 మనం ప్రతినిధిః**
సూర్యాపేట నియోజకవర్గంలో ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి బెదిరిస్తున్నాడని డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ సతీమణి వట్టె రేణుక విమర్శించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్‌లోని ఆయన నివాసం నుండి సూమారు 500 పై చిలుకు నాయకులు, కార్యర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీని స్థానిక జనగాం క్రాస్ చౌరస్తా వరకు నిర్వహిస్తుండగా రూరల్ పోలీస్ స్టేషన్ వద్దకు రాగానే అక్కడికి చేరుకున్న డిఎస్పీ నాగభూషణం, సిఐలు ఆశోక్, రాజశేఖర్‌లు తమ సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వట్టె జానయ్య సతీమణి 13వ వార్డు కౌన్సిలర్ రేణుక మాట్లాడుతూ..... గత 10 ఏండ్లుగా మంత్రి జగదీష్‌రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన తమను మంత్రి జగదీష్‌రెడ్డి అక్రమ కేసులు పెట్టి భయ బ్రాంతులకు గురి చేస్తున్నాడని, దీనికి ప్రధాన కారణం ఇటివల కాలంలో వట్టె జానయ్య యాదవ్ ప్రజాభిష్టం మేరకు బడుగుబలహీన వర్గాల అభివృద్ధి కోసం మంత్రిని నిలదీసినందుకు ఒకే రోజు 74 కేసులు తమ భూములను కబ్జా చేశారనే సాకుతో జానయ్యపై కేసులు పెట్టించారని, ఆవేదన వ్యక్తం చేశారు. గత పదిసంవత్సరాలుగా మంత్రికి కుడి భుజంలా ఉండి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మంత్రి గెలుపే లక్ష్యంగా పని చేసిన వ్యక్తి నేడు బిసి ...

2లో...

# ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు అందరికి ఉండాలి

**– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

**హుజూర్‌నగర్,ఆగస్టు27,మనంన్యూస్‌:** గ్రామ దేవతలను ప్రతిశ్రావణ మాసంలో పూజించి మొక్కులు చెల్లించుకోవడం మన తెలంగాణ సంస్కృతి అని ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో మళ్ళీ గెలుస్తానని అందరికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ముత్యాలమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పూలమాలలు, పట్టువస్త్రాలతో అలంకరించి మొక్కులు చెల్లించారు. భక్తులు ఉదయం నుండే బోనాలు వండుకుని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ముత్యాలమ్మ తల్లి దీవెనలతో గ్రామాలు సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, ముత్యాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ చామకూరి గురుపాదం, కోనుగంటి కన్నారెడ్డి, బొమ్మగాని శ్రీను, చామకూరి మధు, కొత్త వీరయ్య, యడ్ల కోటిరెడ్డి, గ్రామపెద్దలు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





**శ్రీనివాస్‌పురంలో....** మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, సర్పంచ్ పత్తిపాటి రమ్యనాగరాజు, గ్రామపెద్దలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**బూరుగడ్డలో....** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో ఆదివారం అత్యంత వైభవంగా ముత్యాలమ్మ జాతర జరిగింది. గ్రామస్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సలీమారంజాన్‌బేగం, మాజీ సర్పంచ్ రాధికఅరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు



(మొదటిపేజీ తరువాయి)

నినాదాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లాడనే ఉద్దేశ్యంతో, తమ బడుగుబలహీన వర్గాల ప్రజలకు జరుగుతున్న అన్యాయన్ని ఎదిరించినందుకు పాలక పక్షపార్టీ స్థానిక మంత్రి అక్రమ కేసులు బనాయించి జానయ్యను బెదిరించాలని చూస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగంలో బిసిలకు రావాల్సిన హక్కులను నాయకులు కాలరాస్తున్నారని, దీనిని ఎట్టి పరిస్థితులలో సహించేదే లేదని, మంత్రి ఆగడాలను సూర్యాపేట నియోజకవర్గం ప్రజల ముందు బయటపెడతానని జానయ్య మిడీయాముందుకురావడంతో తన గొంతును నొక్కేందుకు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి ఎన్ని అక్రమ కేసులు పెట్టించిన భయపడే ప్రసక్తేలేదని, తన భర్త బడుగుబలహీన వర్గాల అభివృద్ధి కొరకు దేనికైన సిద్ధమేనని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సూర్యాపేట నుండే శాసన సభ్యుడుగా పోటీ చేసి బహుజన వాదాన్ని ప్రజల ముందు పెడతామని హెచ్చరించారు. జానయ్య బలహీన వర్గాల తరుపున పోటీ చేస్తే మంత్రి జగదీష్‌రెడ్డి ఓటమి ఖాయమనే భయంతో తన భర్తను భయభ్రాంతులకు గురిచేసి పిడియాక్ట్ నవోదు చేసి జైలుకు పంపాలని మంత్రి వ్యూహరచనలు చేస్తున్నాడని దీనిని రాబోయే రోజుల్లో ప్రజలే తిప్పి కొడతారని పేర్కొన్నారు. అనంతరం మంత్రి జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధంచేసి నిరసన తెలిపారు. అక్కడే ఉన్న పోలీసులు సర్దిచెప్పడంతో వెనక్కు తిరిగి వెళ్లిపోయారు. ఈ నిరసన ర్యాలీలో చాంద్‌పాష, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## సాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేయాలి



**హుజూర్‌నగర్, ఆగస్టు27,మనంన్యూస్‌:** సాగర్ ప్రాజెక్ట్‌లో 518అడుగుల నీటిమట్టం ఉందని వెంటనే సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎడమ కాలువ పరిధిలోని 25వేల ఏకరాలు పైన ఆయకట్టు బోర్లు, బావుల క్రింద వరిపంటలు సాగుచేస్తున్నారని, ఎండలు తీవ్రంగా ఉండటంతో బోర్లు, బావుల్లో నీరు 2,3 గంటలకే అడుగంటి పోతున్నాయన్నారు. సాగర్‌డ్యాంలో 500అడుగుల లోపు నీరు ఉన్నప్పుడు సాగునీరు విడుదల చేసిన సందర్భంగా గుర్తు చేశారు. రైతులు వర్షాలకై ఆకాశం వైపు, సాగర్ నీటి విడుదల కై ప్రభుత్వం వైపు చూస్తున్నారని, నీటిని విడుదల చేయకుంటే బోర్లు, బావులు పూర్తి అడుగంటిపోయి వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందని ప్రభుత్వం రైతాంగ పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిల వెంకటయ్య, చందాల భిక్షం, చేకూరి తిరపయ్య, అన్నపునేని మాధవరావు, వీరమల్లు చిన్నసాయిలు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నాను జయప్రదం చేయండి

**సూర్యాపేట టౌన్ 27 మనం న్యూస్‌:** సెప్టెంబర్ 01 తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సోమయ్య అన్నారు. ఆదివారం ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ...... పిఆర్‌సి కమిటీని వెంటనే నియమించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి ప్రకటించాలని, నూతన పెన్షన్ విధానాన్ని, నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని, ఉపాధ్యాయులపై ఉన్న కోర్టు కేసులను పరిష్కరించి బదిలీలు, పదోన్నతులను చేపట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌళిక వసతులను కల్పించాలని కోరారు. మన ఊరు మన బడి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, పారిశుధ్య కార్మికులను నియమించాలని, విద్యా వ్యవస్థలలో మిగిలిన ఇతర సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం సభ్యులు రాములు, అనిల్ కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, అరుణభారతి, వీరారెడ్డి, వెంకన్న, దామోదర్ తదిరులు పాల్గోన్నారు.

# సెప్టెంబర్ 3న గంగమ్మ జాతర

**హుజూర్‌నగర్,ఆగస్టు27,మనంన్యూస్‌:** పట్టణంలోని ప్రజాభవన్‌లో ఆదివారం యాదవ కులపెద్దల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రతిసంవత్సరం శ్రావణమాసంలో యాదవ కులస్తుల ఆరాధ్య దైవమైన గంగమ్మ జాతర నిర్వహణ పై కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా సెప్టెంబర్ 3న జరిపేందుకు తీర్మాణం చేశారు. పట్టణంలోని యాదవ కులస్తులందరూ 3న జరిగే గంగమ్మ జాతరలో కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కులపెద్దలు జక్కుల వెంకయ్య, యల్లావుల రాములు, గొట్టే వెంకటరామయ్య, జక్కుల మల్లయ్య, జక్కుల నాగేశ్వర్‌రావు, పచ్చిపాల చంటి, గొట్టే నాగరాజు, పాశం రామరాజు, జక్కుల శంభయ్య, గొల్లగోపు నవీన్, యల్లావుల రాము, తదితరులు పాల్గొన్నారు.



## వట్టె జానయ్యను వెంటనే అరెస్టు చేయాలని ధర్నా



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 27 మనం న్యూస్‌:** డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ తమ భూములను కబ్జా చేశాడని ఆరోపిస్తు బాలెంల, పిల్లలమర్రి, వరుధిని నగర్‌లకు చెందిన బాధితులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తు ఆదివారం జనగాం క్రాస్‌రోడ్డులోని జాతీయ రహదారిపై గంట పాటు ప్లకార్డులతో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా భూములు కబ్జాకు గురైన బాధితులు మాట్లాడుతూ...... అధికార బిఆర్‌ఎస్ పార్టీని అడ్డం పెట్టుకుని తమ భూములను ఆక్రమించాడని, ఇదేమని ప్రశ్నిస్తే ఆయన అనుచరులతో దాడి చేయించాడని, బాధితులు మిడీయాముందు వాపోయారు. గత పది సంవత్సరాల నుండి తమ పోరాటం కొనసాగిస్తునే ఉన్నామని, కాని ప్రతి సారి తన అధికార పలుబడిని ఉపయోగించి న్యాయం జరుగకుండా చేశాడని ఆరోపించారు. పైసా పైసా కుడబెట్టుకుని కొనుగోలు చేసిన తమ భూములను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా తమను బెదిరించి భూములను లాక్కున్నాడని, ఇదేమని ప్రశ్నిస్తే భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, వట్టె జానయ్య యాదవ్ నుంచి తమకు ప్రాణహాని ఉందని, వెంటనే ఆయనను అరెస్టు చేయాలని బాధితులు వెడుకొన్నారు. ఈ ధర్నాలో వల్లెం శేఖర్, రామోజు శ్రీనివాసచారీ, గాయం పద్మా, ఎర్ర భద్రరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## అయ్యప్ప దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

**సూర్యాపేట టౌన్ ఆగస్టు 27 మనం న్యూస్‌:** జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగిందని క్రమశిక్షణ, ఇంటర్నల్ ఆడిట్ కమిటీ తెలిపింది. అధ్యక్షుడుగా బెలిదె శ్రీనివాసులు, ఉపాధ్యాక్షుడు భూపతి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎల్లూరి రాంబాబు, సహాయ కార్యదర్శి మారం వెంకటేశ్వర రావు, సంయుక్త బూర్ల మధుసుధన్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పోలా రాధాకృష్ణ, పాల్వాయి రవీందర్, మిర్యాల సంపత్, జటంగి రవి, ఆడిట్ కమిటీ మట్టపల్లి రాధాకృష్ణ, ఓరుగంటి సూర్యానారాయణ, శ్రీపాద భాస్కరాచారి తదితరులు పాల్గోన్నారు.



# ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ తో రాష్ట్ర వ్యాప్తంగా హర్షం

**–టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య**



**నకిరేకల్,ఆగస్టు27,(మనం న్యూస్):** కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఎస్సీ, ఎస్టీ పేదలకు న్యాయం జరుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి కొండేటి మల్లయ్య అన్నారు. నకిరేకల్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొండేటి మల్లయ్య మాట్లాడుతూ...చేవెళ్లలో జరిగిన ప్రజాగర్జన సభ వేదికగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ద్వారా డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ కలలను సాకారం నిజం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సంచలనాత్మక నిర్ణయాలు తీసుకోవడంపై నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ తరుపున హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని, ఉద్యోగాలు సాధించాలనే తపనతో అప్పులు చేసి కోచింగ్ లకు పోయి ఉద్యోగాలు రాక నిరుద్యోగుల తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన చెందారు. డిక్లరేషన్ లో భాగంగా ఎస్సీలకు 18శాతం, ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్లు కేటాయించి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో అమలు చేసి నిరుద్యోగ యవత అభ్యున్నతికి తోడ్పాటునందించబోతున్నామని చెప్పారు. అంబేడ్కర్ అభయ హస్తం కింద ఎస్టీ, ఎస్సీ లకు చెందిన ప్రతి కుటుంబానికి రూ. 12లక్షలు చేస్తూ, దళిత వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడం గొప్పవిషయమని అన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో తెలంగాణ ప్రభుత్వం గృహలక్ష్మీ పేరుతో మరో మోసానికి తెరలేపుతున్నారని ఆరోపించారు. దళిత బంధు పథకం పేరుతో కేసీఆర్ ప్రభుత్వం భారీ మోసానికి తెరలేపిందని, ఆ పథకం అధికార పార్టీ నాయకులకే బంధువు అయ్యిందని దుయ్యబట్టారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా తీవ్ర అన్యాయం చేస్తున్నారని, ఈ వర్గాలకు న్యాయం జరగాలనే కాంగ్రెస్ పార్టీ దృఢ నిశ్చయంతో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను ప్రజల ముందుకు తీసుకువచ్చిన విషయంపై ప్రజలు గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలికేట్ సుంకరబోయిన నర్సింహ యాదవ్, రాష్ట్ర నాయకులు చామల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ జటంగి వెంకట నర్సయ్య, మాజీ సర్పంచ్ పన్నాల రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ లింగాల వెంకన్న, మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్, రామన్నపేట పట్టణ అధ్యక్షుడు, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు జమీరుద్దీన్, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, శంకర్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, కడపర్తి గ్రామ శాఖ తొడుసు సైదులు, మహిళా మండల అధ్యక్షురాలు కొండ అంజమ్మ, పట్టణ అధ్యక్షురాలు సురిగి జ్యోతి, యూత్ నాయకులు ఆవుల వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

**–సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న గ్రామాలు**
**–మిషన్ భగీరథ ద్వార ప్రతి ఇంటింటికి సురక్షితమైన తాగు నీరు**
**–గ్రామాలు సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**

**చింతపల్లి ఆగస్టు 27(మనం న్యూస్):** ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఊరు –మన ప్రభుత్వం–మన పథకాలు" కార్యక్రమం భాగంగా చింతపల్లి మండలం సాయిరెడ్డిగూడెం గ్రామంలో రూ. 80లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు. ప్రతీ నెల పల్లె ప్రగతి కింద నిధులను మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు. తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు. మిషన్ భగీరథ ద్వార ప్రతి ఇంటింటికి సురక్షితమైన తాగు నీరు అందించడం జరుగుతుంది అని ఆయన అన్నారు. గ్రామాలు సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. కోట్లాది రూపాయలతో గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. వ్యవసాయానికి 24గంటల కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది అని ఆయన అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు అంతేగాకుండా, గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నదని చైతన్యపర్చాలని కోరారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య లిసాగర్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,సర్పంచ్ల పోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కేశగోని రవీందర్ గౌడ్,ఎంపీటీసీ ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గోపిడి కిష్టారెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు, మండల పార్టీ



ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్,దళిత బంధు జిల్లా సభ్యులు మాస భాస్కర్,యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా, బిఆర్ఎస్ నాయకులు గండేటి వెంకటయ్య,చింతకుంట్ల విజయ్, రాటకొండ నరేంద్ర ప్రసాద్,కుంభం శ్రీశైలం గౌడ్, వాంకుడావత్ బాల్ సింగ్, బిచ్యనాయక్,కేతావత్ జగన్ నాయక్, చెట్టిపల్లి రవి, దండేటికార్ ప్రసాద్,బాదేపల్లి పులిరాజు, బాదేపల్లి నిరంజన్,చందర్ నాయక్,మర్ల వెంకటయ్య,ఆలంపల్లి వెంకటయ్య,బొలగోని శ్రీను,సిమర్ల శ్రీను యాదవ్,ఉప సర్పంచ్ గండేటి కళమ్మ బాల అంజయ్య,గండేటి సత్యనారాయణ, బొడ్డు సైదులులి తదితరులు పాల్గొన్నారు.

## క్రమ శిక్షణ ఏకాగ్రతకు భక్తి ఓ మార్గం...! యువనేత నల్లమోతు సిద్ధార్థ

**మిర్యాలగూడ ఆగష్టు 27 (మనం న్యూస్)** :ఉదయాన్నే నిద్రలేచి స్నానం ఆచరించి వ్యక్తి గత పనులకు సంసిద్ధమయ్యేందుకు ఏకాగ్రత ను పెంచుకునేందుకు క్రమ శిక్షణతో కూడిన జీవనం గడిపేందుకు భక్తి ఓ మార్గమని బీఆర్ఎస్ యువ నేత నల్లమోతు సిద్ధార్థ అన్నారు. ఆదివారం స్థానిక తాళ్ల గడ్డ శ్రీ కట్టా ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఆలయ ఆవరణలో ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకకు మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు తో కలసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సంస్కృతికి సాంప్రదాయాలను కాపాడాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాచీన, గుర్తింపు పొందిన పుణ్యక్షేత్రాలపునర్మి ణాలను చేపడుతూ ఆధ్యాత్మిక అభివృద్ధికి పర్యాటక రంగ విస్తరణకు దోహదం చేస్తోందన్నారు.



## వరుస పందుల మృత్యువాత..

**– మున్సిపాలిటీ సిబ్బంది తగు జాగ్రత్తలు పాటించాలి**



**నాగార్జునసాగర్ ఆగస్టు 27 మనం న్యూస్:** నందికొండ మున్సిపాలిటీ పరిధిలో రోజురోజుకీ పందులు అధిక సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. నందికొండ మున్సిపాలిటీ సిబ్బంది చనిపోయిన పందులను తీసివేసే సమయంలో తగిన జాగ్రత్తలు చేపట్టి పందుల నుండి వెలువడుతున్న దుర్వాసనైనా చనిపోయిన పందుల వల్ల సోకేఎటువంటి జబ్బులకైనా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతైనా అవసరం ఉంది అని స్థానికులు తెలుపుతున్నారు. ఐదవ వార్డు కౌన్సిలర్ రమేష్ జి తెలిపిన సమాచారం మేరకు ఆదివారం ఉదయం ఐదవ వార్డులో 15, సాయంత్రానికి అదే వార్డులో 6 పందులు మొత్తం కలిపి 21 పందులు మృతి చెందాయని ఈ మృతి గల కారణాలు తెలియడం లేదని,బహుశా ఏదో పందులకు సంబంధించిన వైరస్ సోకి మృతి చెందుతున్నాయని కౌన్సిలర్ తెలిపారు. వార్డు ప్రజలు ఇచ్చిన సమాచారంతో కౌన్సిలర్ రమేష్ జి వెంటనే స్పందించి వార్డు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మున్సిపల్ సిబ్బందితో చనిపోయిన పందులను తీసివేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదివారం రోజు కూడా పిలిచిన వెంటనే తక్షణమే మున్సిపల్ సిబ్బంది స్పందించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. గత పది రోజులుగా దాదాపు 200 వరకు పందులు మృతి చెందాయని కౌన్సిలర్ రమేష్ జి తెలిపారు. ఈ విధంగా పందులు మృతి చెందడం పట్ల పందుల పెంపకం దారులు లబో దిబో మంటున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పందులు మృతి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని పందుల పెంపకం దారులు కోరుతున్నారు.

## కాసుల ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం



**బీబీనగర్: ఆగష్టు27, (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని పంజాల నర్సింహ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో తన వంతు సహాయంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కాసుల ఆంజనేయులు గౌడ్ రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా గోరుకంటి సత్తయ్య అనారోగ్య భారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో రూ. 5వేలు అందజేయగా ఇట్టి నగదును బాధిత కుటుంబాలకు ఆదివారం పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పంజాల ప్రవీణ్ గౌడ్, పంజాల గణేష్ గౌడ్, శ్రీదర్, పంజాల లాలయ్య గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల మహోత్సవం లో పాల్గొన్న చిరుమర్తి లింగయ్య



**చిట్యాల, ఆగస్ట్ 27(మనం న్యూస్ ):** నార్కట్ పల్లి పట్టణ యాదవుల బోనాల మహోత్సవాల సందర్భంగా ఆయా దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.

## తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి,ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక

### – రమావత్ రవీంద్ర కుమార్ – నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ శాసన సభ్యులు

**చింతపల్లి, ఆగస్టు 27( మనం న్యూస్):** తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి,ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని,సబ్బండ వర్గాలకు రాజకీయ ,సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర అన్నారు.ఆదివారం చింతపల్లి మండలం కుర్మేడు ఎక్స్ రోడ్డు వద్ద శ్రీ శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... సర్వాయి పాపన్న గౌడ్ కృషిని,పోషించిన చారిత్రక పాత్ర స్మరించుకున్నారు. తెలంగాణ స్వయం పాలనలో సబ్బండ వర్గాలకు రాజకీయ అధికారంలో భాగస్వామ్యం లభించిందని, స్వరాష్ట్రంలో వేలాది మంది దళిత, బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దడం ద్వారా పాపన్నగౌడ్ ఆశయాలను అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ దాత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘాల జెఎసి ఛైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గౌడ కల్లు గీత వృత్తిదారుల సంఘం అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జయిని విద్య సాగర్ రావు,స్థానిక సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్,యం.పి.టి.సి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, అండేకార్ అశోక్, చాంద్ పాషా, దండేటికార్ ప్రసాద్, దండేటికార్ మోహన్, మల్లోజు జగన్, బాదేపల్లి పులిరాజు గౌడ్,గౌడ సంఘం మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్య గౌడ్, కన్వీనర్ పెద్ద జంగయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి పెద్ద మల్లేష్



గౌడ్,పందుల యాదయ్య గౌడ్,గండు శ్రీను గౌడ్,గౌని రవి గౌడ్,అనంతుల చిన్న మల్లేష్ గౌడ్,అలువాల వెంకటయ్య గౌడ్,జెల్లా నర్సింహ్మా గౌడ్,సిమర్ల శ్రీను యాదవ్,గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లేశం లాంటి సహజ కవులు ఇప్పటికీ పద్య సాహిత్యాన్ని ముందుకు తీసుకువెళ్లడం అభినందనీయం

**మనం మోత్కూర్, ఆగస్టు 27( మనం న్యూస్):** : మల్లేశం లాంటి సహజ కవులు ఇప్పటికీ పద్య సాహిత్యాన్ని ముందుకు తీసుకువెళ్లడం అభినందనీయమని ప్రముఖ సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ అన్నారు. ఆదివారం మోత్కూర్ లో ప్రజాభారతి ఆధ్వర్యంలో జరిగిన తెలుగు భాషా శతకం గ్రంథా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ శతాబ్దం నుండి నేటి వరకు పద్య సాహిత్యంలో అనేక శతకాలు వచ్చాయని అన్నారు. కవులు వైవిధ్యమైన ఇతివృత్తాలను ఎంచుకొని కొత్తదనంతో రచనలు చేయాలని సూచించారు. తెలుగు భాషను ఇతివృత్తంగా ఎంచుకొని మల్లేశం శతకం రాయడం గొప్ప విషయమని తెలుగు భాష పట్ల తనకున్న అభిమానాన్ని తెలియజేస్తుందని అన్నారు. ప్రముఖ కవి నాగార్జున డిగ్రీ కళాశాల తెలుగు శాఖధిపతి కృష్ణ కౌండిన్య గ్రంథ సమీక్ష చేస్తూ మోత్కూరు సాహిత్య వారసత్వం కలిగిన ప్రాంతమని పోతన, సుద్దాల హనుమంతు లాంటి గొప్ప సాహితీవేత్తలు నడియాడిన నేల అని వారి సాహిత్య ప్రభావం వల్లనే ఈ ప్రాంతంలో సాహిత్య వాతావరణం వెల్లి విరుస్తుందని అన్నారు. వారి వారసత్వ ప్రభావం ఈ మట్టిలో ఉన్నదని అందుకే మల్లేశం లాంటి సహజ కవులు రాణిస్తున్నారని అన్నారు. తెలుగు భాష తెలుగు పద్యం నిరాదరణకు గురవుతున్న సందర్భంలో మల్లేశం తెలుగు భాషను ఇతివృత్తంగా ఎంచుకొని శతకం రాయడం అభినందనీయమని అన్నారు.కార్యక్రమంలో ముందుగా సుద్దాల అశోక్ తేజ కూరెళ్ళ విఠలాచార్య పుస్తకాన్ని ఆవిష్కరించారు. గ్రంథ రచయిత తనకు పద్య సాహిత్యంలో ఓనమాలు దిద్దించిన గురువు రామనాథం గారి సతీమణి శశిరేఖ రామనాథం గారికి అంకితం ఇచ్చారు. ప్రజాభారతి అధ్యక్షుడు దేవినేని



అరవిందరాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రజాభారతి వ్యవస్థాపక అధ్యక్షులు పోరెడ్డి రంగయ్య ,జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పోరెడ్డి రంగయ్య ,నల్లగొండ సృజన సాహితీ అధ్యక్షుడు పెరుమాళ్ల ఆనందం ,అమ్మ యాది ఫౌండేషన్ అధ్యక్షుడు పెండెం సత్యనారాయణ విశ్రాంత ఉపాధ్యాయుడు రంగస్థల నటుడు ఎండి రెహమాన్ అలీ, ప్రజాభారతి గౌరవాధ్యక్షుడు ఎస్ ఎన్ చారి ,కార్యదర్శి గుమ్మడెల్లి వెంకన్న తొగిటి మనోహరాచారి ,కాంబోజు మహేందర్ ,టి.ఉప్పలయ్య మర్రి జయశ్రీ గ్రంథ రచయిత మెరుగు మల్లేశం వారాల యాదగిరి గాదె వెంకటేశ్వర్లు బోళ్ళ హనుమంతు భయ్యాని వెంకటేశ్వర్లు, బయ్యాని రాజు ఎం సోమయ్య చేపూరి అనిల్ మోత్కూరు సుజాత దర్శనం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా డ్రైనేజీ, సమస్యలు పరిష్కరించకుంటే మున్సిపల్ ఆఫీస్ ముట్టడిస్తాం.

### – బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని

**చిట్యాల, ఆగస్ట్ 27(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణం లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, సిసి రోడ్లు వేపిస్తామని మమ్మల్ని పాటించుకోవడం లేదని 4వ వార్డ్ రైల్వే స్టేషన్ రోడ్డు జమ్మి నగర్ కాలనీ వాసులు బి ఎస్ పి నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ఇంటింటికి బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని కార్యక్రమం ప్రారంభించింది.అనంతరం వారు మాట్లాడుతూ మురుగు నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుంది. ఈ డ్రైనేజీ కాలువలు లేక మురుగునీరు ప్రవహించే మార్గం లేక డ్రైనేజీ కాలువ నుంచి వెదజల్లే దుర్గంధం కారణంగా ఎప్పుడు ఎలాంటి రోగాల బారిన పడాల్సివస్తుందోనని కాలనీ వాసులు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు అని అన్నారు.కాలనీ లో నివసించే ప్రజలు ఇళ్లముందు కాలువల్లో మురుగు నీరు ఉన్నప్పటికీ తమ తలరాతలు ఇంతేనని గడుపుతూ వస్తున్నారు. దుర్వాసన వెదజల్లుతుండటంతో అనేక మందికి రోగాల భారిన పడుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు దాడి చేస్తుండటంతో మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధుల బారిన పడతానేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.మురుగు నీరు నిండి దోమల వ్యాప్తికి వృద్ధి చెందుతుంది.ఈ అస్తవ్యస్త డ్రైనేజీ కారణంగా స్థానికులు ప్రతి రోజూ మురుగు నీటి మధ్య సహజీవనం సాగిస్తున్నారు. దీంతో రోగాలకు గురవుతున్న పరిస్థితులు దాపరిస్తున్నాయి.నాయకులు, అధికారులు మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని అన్నారు .ప్రజలు విషయాన్ని నాయకుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుంచి ఎలాంటి స్పందన కనిపించడం



లేదన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో నాయకులు పూర్తిగా వైఫల్యం చెందడానికి ఈ ఘటనే నిదర్శనం అని అన్నారు.ఇప్పటికైనా నాయకులు,అధికారులు మురుగు నీరు నిల్వ ఉండకుండా వెళ్లే మార్గం దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, మండల అధ్యక్షులు గ్యార శేఖర్, కోశాధికారి మునుగోటి సత్తయ్య, నాయకులు అన్నమళ్ళ సైదులు, భీంపాక అజయ్ బి ఎస్ పి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



**మేళ్ళచెర్వు,ఆగస్టు27,మనంన్యూస్:** అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మేళ్ళచెర్వు మండలానికి చెందిన జర్నలిస్టులు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ మేళ్ళచెర్వు మండల ప్రెస్‌క్లబ్ ఆద్వర్యంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సానుకూలంగా స్పందించి అర్హులైన జర్నలిస్టుందరికి ఇండ్ల స్థలాలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ధరవత్ రవీందర్‌నాయక్, జర్నలిస్టులు చింతారెడ్డి గోపిరెడ్డి, గొట్టే వెంకట్, ప్రధాన కార్యదర్శి విజయ్‌శంకర్, వీరస్వామి, ఆంజనేయులు, గోపిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కోలాట కమిటీ ఎన్నిక



**వేములపల్లి ఆగస్టు 27( మనం న్యూస్ ) :**మండలంలోని రావుల పెంట గ్రామంలో మహిళా కోలాట కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గ్రామంలో ఉన్న నాలుగు మహిళా కోలాట బృందాలు మన గుడి, మన సంప్రదాయం, మన సంస్కృతి కార్యక్రమంలో భాగంగా మాస్టర్ పల్లా ప్రసాదు ఆధ్వర్యంలో కమిటీ ఎన్నుకున్నారు. గ్రామ కోలాట కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా పిట్టల జయమ్మ,పోలబోయిన వరలక్ష్మి ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మన సంస్కృతి ,సంప్రదాయాలు కాపాడుకోవడం కోసం ఇలాంటి కార్యక్రమాలు అవసరమని అన్నారు. మహిళా కోలాట కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఉపాధ్యక్షురాలు గంగారపు లింగమ్మ ,సహాయ కార్యదర్శి తరికొప్పుల నీలమ్మ, జిన్నే శ్రీదేవి, కోశాధికారి శీలం పెద్ద పద్మ ,నాలుగు కోలాట బృందాల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి మనిషి మొదట తన శరీరాన్ని ప్రేమించాలి -పల్లపు బుద్ధుడు

**చిట్యాల, ఆగస్ట్ 27(మనం న్యూస్ ):** నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ లాంగ్ సుదర్శన క్రియ కార్యక్రమం ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో



శ్రీ రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాధనలు, ఆసనాలు వేసి నేర్పించడం జరిగింది. వామప్, సూర్య నమస్కారాలు, పద్మాసనాలు, ప్రాణయామ మరియు సుదర్శన క్రియ కార్యక్రమాలు బుద్ధుడు వేసి నేర్పించడం జరిగింది. ఈ క్రియల ద్వారా మనలోని శ్వాస ప్రక్రియ ఎంతో ఉత్సాహంగా ప్రశాంతంగా తీసుకోవడానికి వీలు కల్పిస్తూ ఈ యొక్క లాంగ్ సుదర్శన క్రియ ఏర్పాటు చేయబడిందని తెలియజేశారు. నిత్యజీవితంలో సాధన, సేవ, సత్సంగ్ కార్యక్రమాలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లోజు శ్రీకాంత్, ఖమ్మం పాటి సతీష్, పాకాల సత్యనారాయణ, రూపాని రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ఓటర్ నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## – అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు

**భువనగిరి, ఆగస్టు 27 (మనం న్యూస్):** ఓటరు నమోదు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఎ.భాస్కరరావు కోరారు. ఆదివారం నాడు ఆయన భువనగిరి పట్టణంలోని గంజి హైస్కూలులో 66, 69, 70, విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలోని 73, 74 నెంబర్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రత్యేక శిబిరాల నిర్వహణ తీరుతెన్నులను, ఓటరు జాబితాలను పరిశీలించారు. బిఎల్ఓల వద్ద గల రిజిస్టర్లను తనిఖీ చేసి, ఓటర్ల నమోదు, మార్పులు చేర్పుల వివరాలను పరిశీలించారు. ప్రత్యేక శిబిరంలో అప్పటి వరకు ఎంత మంది కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నదీ, ఫారమ్ – 6, 8 ఎన్ని వచ్చాయని ఆరా తీసారు. ప్రత్యేక శిబిరాల గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 26, 27, సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రత్యేక శిబిరాల రోజులలో జిల్లా లోని అన్ని పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులు ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని తెలిపారు. కొత్తగా ఓటరు నమోదుకు ఫారం– 6, సవరణలు, మార్పులు,




చేర్పులకు ఫారం 8, తొలగింపుకు ఫారం 7 ను వినియోగించుకోవాలని తెలిపారు. ఆయా ఫారాలు అన్ని పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రత్యేక ఓటరు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నదీ లేనిది, ఏవేని తప్పులు ఉన్నాయా అన్నది చెక్ చేసుకోవాలన్నారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటే కీలకమని గుర్తించాలన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ హరికిషన్, బూత్ లెవల్ అధికారులు ఉన్నారు.

# సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలి: కర్ణాటక మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రభు చౌహాన్.


**చింతపల్లి ఆగస్టు 27 (మనం న్యూస్):** సీఎం కేసీఆర్ నిరంకుశ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలని కర్ణాటక మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రభు చౌహాన్ అన్నారు. భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యేప్రవాస్ యోజనలో భాగంగా చింతపల్లి మండల కార్యవర్గ సమావేశం స్థానిక మండల కేంద్రంలో మండల అధ్యక్షులు శివర్ల రమేష్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్ణాటక మాజీ మంత్రి ప్రస్తుత హౌరా బాద్ ఎమ్మెల్యే ప్రభు చౌహాన్ గారు విచ్చేసి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ..... దేవరకొండ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని కెసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి బూతులో ఎండగడుతూ ప్రజలకు తెలియజేయాలని కెసిఆర్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని అన్నారు.రాబోవు రోజులలో దేవరకొండ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ గెలుపు లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న మౌని రాములు మరియు దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ మరియు దేవరకొండ కంటెస్టెంట్ క్యాండిడేట్ కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ మండలంలో ప్రతి బూతులో కార్యకర్తలు బూత్ కమిటీలతో పటిష్టపరచుకొని ప్రతి బూతులో కూడా భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ పోలేపల్లి రాంనగర్ సర్పంచ్ కాసోజు బ్రహ్మచారి కుర్మపల్లి ఎంపిటిసి ఎగిరిశెట్టి అనిత బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బొడ్డు మహేష్ గౌడ్,కట్ట సైదులు, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపిడి అనిల్ రెడ్డి, సముద్రాల నగేశ్, దేవరకొండ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ జల్లా భాస్కర్, సందుపట్ల రాజేష్ సాగర్, గొట్టె పర్వతాలు, గొడ్డేటి మధు, బొడ్డు ఆంజనేయులు, గాదరీ జంగయ్య, నాగిల్ల సైదులు, మసని సైదులు,వనం శేషు, ఏర్పుల



యాదగిరి, వడ్లకొండ వెంకటేష్ మరియు చింతపల్లి మండల సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల పదాదికరులు, శక్తి కేంద్ర ఇంచార్జి లు, బూత్ కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి లు, కార్యకర్త మిత్రులు పాల్గొన్నారు.

# కనుల పండువగా ముత్యాలమ్మకు బోనాలు

**నల్గొండ రూరల్ –ఆగస్టు 27 (మనం న్యూస్):** శ్రావణ మాసం సందర్భంగా పలు గ్రామాల్లో ముత్యాలమ్మ, మారమ్మ, మైసమ్మ దేవతలకు భక్తులు బోనాలు సమర్పిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం నల్గొండ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బోనాల పండుగను వైభవంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని ఖాజీరామారంతో పాటు పలు గ్రామాలలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఊర ముత్యాలమ్మ, మారమ్మ, మైసమ్మ దేవతలకు నిర్వహించిన బోనాల వేడుకలు కన్నుల పండగగా సాగాయి. శివసత్తుల, పోతరాజుల విన్యాసాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తొలుత మహిళలు పుర వీధుల గుండా గ్రామం నడిబొడ్డున ఉన్న కోట మైసమ్మ, బొడ్రాయి వద్దకు మహిళలు బోనాల నెత్తిలో పెట్టుకొని డప్పు చప్పులు నడుమ ఊరేగింపుగా చేరుకున్నారు. గౌడ సంఘం తోపాటు, పెరిక, గొల్ల, సాకలి, మాల, మాదిగ, సబ్బండ కులాల ఆధ్వర్యంలో కోట మైసమ్మ దేవాలయం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ శివారులోని ఊర ముత్యాలమ్మ, దేవాలయాల వద్దకు మహిళలు అమ్మవార్లకు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు సైదులు గౌడ్, సుంకరి శ్రీనివాస్, పాలకూరి యాదయ్య గౌడ్, దండంపల్లి యుగంధర్ గౌడ్, కస్పరాజు శ్రీనివాస్, దండంపల్లి రవికుమార్ గౌడ్ , గద్దం నవీన్ కుమార్,అనంతుల శ్రీనివాస్, అనంతుల వేణు, పాలకూరి శ్రీను, ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా పీవీ శ్యాంసుందర్రావు జన్మదిన వేడుకలు



**భువనగిరి, ఆగస్టు 27 (మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా రథసారథి పి.వి.శ్యాంసుందర్ రావు జన్మదినం సందర్భంగా భువనగిరి పట్టణం రాయగిరిలోని సహృదయ అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బిజెపి భువనగిరి పట్టణ అధ్యక్షులు పాదరాజు ఉమా శంకర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ శ్యాంసుందర్ రావు ఎన్నో ఉన్నతమైన పదవులను అలంకరించి మరింత ఉన్నత స్థాయిలో సమాజ సేవకు పునరంకితం కావాలని ఆ శక్తిని దేవుడు ప్రసాదించాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగరావు, జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్ గుప్తా, భువనగిరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, బిజెపి జిల్లా కార్యదర్శులు కొండం ఉపేందర్ గౌడ్, రత్నాపురం బలరాం, జనగాం కవిత నరసింహ చారి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నాపురం శ్రీశైలం, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎంగిలి లక్ష్మణ్, పట్టణ ఉపాధ్యక్షులు ఈదులకంటి మానస కరుణాకర్ గౌడ్, పట్టణ కార్యదర్శి బెజ్జంకి రామకృష్ణారెడ్డి, నాయకులు మేడి కోటేష్, ఎర్రబెల్లి నాగరాజు, అడపా నరేష్, మల్లెబోయిన బాల నరసింహ, ఆకుల మహేష్, సుధ గాని మల్లికార్జున్ పాల్గొన్నారు.

## ఓటర్ అవగాహన సదస్సును విజయవంతం చేయండి

**కోదాడ,ఆగష్టు 27 మనం న్యూస్:**ఓటర్ అవగాహన కోసం 1000 మంది ప్రభుత్వ ఉద్యోగులతో బైక్ ర్యాలీ నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్( హాజరవుతున్నారు.ఈ కార్యక్రమం 29.08.2023 మంగళవారం ఉదయం :9.00 గంటలకు సన ఇంజినీరింగ్ కాలేజి నుండి విష్ణు రాం థియేటర్ కోదాడ,వరకు. కావున,జిల్లా కలెక్టర్,సూర్యాపేట్, ఆదేశాల మేరకు కోదాడ నియోజకవర్గ పరిధిలోని రెవిన్యూ, పంచాయతీ రాజ్,పౌర సరఫరాల శాఖ,మున్సిపల్,పోలీస్,ఆరోగ్య శాఖ,విద్య శాఖ,అగ్రికల్చర్,మహిళ శిశు సంక్షేమ శాఖ,ఇరిగేషన్,మిషన్ భగీరథ మరియు ఇతర శాఖలకు సంబంధించిన అందరు ఉద్యోగులు బైక్ ర్యాలీలో పాల్గొనాలని కోరనైనది.

## ఆలేరులో టిడిపికి పూర్వ వైభవం

**కుందారపు కృష్ణమాచార్యులు........**

**యాదగిరిగుట్టలో టిడిపి నియోజకవర్గ స్థాయి సమావేశం....**

**యాదగిరిగుట్ట ,ఆగష్టు 27 (మనం న్యూస్):** ఆలేరు నియోజకవర్గంలో టిడిపికి పూర్వ వైభవం తీసుకువస్తామని, మండల గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తామని భువనగిరి పార్లమెంటు అధ్యక్షుడు కుందారపు కృష్ణమాచార్యులు అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని మహేశ్వరి ఫంక్షన్ హాల్లో ఆలేరు నియోజకవర్గ టిడిపి సమావేశంలో ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు స్థాపించిన టిడిపిలో చంద్రబాబు నాయకత్వంలో తెలంగాణలో టిడిపి పూర్వ వైభవం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలేరు నియోజకవర్గంలో ఇప్పటికీ టిడిపికి వేలలో అభిమానులు ఉన్నారని ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ వందల మందిని మళ్లీ టీడీపీలోకి తీసుకువచ్చేంత సత్తా కలిగిన వాళ్ళు ఉన్నారని టిడిపికి పూర్వ వైభవం తెచ్చేందుకు శాయా శక్తుల కృషి చేస్తామని అన్నారు. .ఈ కార్యక్రమంలో టిడిపి ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు సాంబి రెడ్డి, బొమ్మలరామారం మండల అధ్యక్షుడు బాల నర్సయ్య, రాజపేట మండలం అధ్యక్షుడు శీలం శ్రీనివాస్ రెడ్డి, మండలం అధ్యక్షుడు పి వెంకటేశు యాదగిరిగుట్ట మండలం అధ్యక్షుడు మచ్చ నరసింహ గౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షుడు పద్మా రెడ్డి, యాదగిరిగుట్ట టౌన్ అధ్యక్షుడు చిత్తార్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు సుంచు శ్రీనివాస్, శ్రీసర్ రాజు, గణపతి కృష్ణ బండ కింది కృష్ణ దుర్గపతి కృష్ణ, చుంచు యాదగిరి సుంచు యాదగిరి, చంద్రగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.